క్లుప్తంగా

మామిడి తోటల పరిశీలన



మామిడి తోటలను పరిశీలిస్తున్న అధికారులు

పాకాల: మండలంలోని కే.వడ్డేపల్లి, దామలచెరువు గ్రామాల్లోని మామిడి తోటలను తిరుపతి జిల్లా ఉద్యానశాఖ అధికారి బి.దశరథరామిరెడ్డి, చీనీ, నిమ్మ పరిశోధన స్థానం పేరూరు, తిరుపతి కీటక శాస్త్రవేత్త బి.శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. బుధవారం వారు మాట్లాడుతూ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన మందులను సరైన సమయంలో మూడుసార్లు పిచికారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో శైలజ, ఏఈఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.

కావల్సినవి అప్‌లోడ్ చేయండి



మాట్లాడుతున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: మనబడి నాడు-నేడు రెండవ దశలో పాఠశాలకు కావలసిన ఫ్యాన్స్, గ్రీన్ చాక్, బోర్డ్స్, టైల్స్, కరెంట్ మెటీరియల్ వంటి వస్తువులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంఈఓ బాబ్జీ తెలిపారు. బుధవారం పాఠశాలల హెచ్‌ఎంలతో, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్స్‌లతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ నాడు-నేడు పనులకు కావలసిన నిధులు మంజూరు అయ్యాయని, బిల్లులు అప్‌లోడ్ చేసి పనులను పూర్తిచేయాలని తెలిపారు. హెచ్‌ఎం గోపి, రాజకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్రీనివాసులు, ప్రకాష్‌రెడ్డి, మునికృష్ణ, జ్యోతి, శివకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి యువశ్రీ

తిరుపతి రూరల్: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-15 ఆధ్వర్యంలో దుర్గసముద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడోరోజు బుధవారం హైస్కూల్లో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి డాక్టర్ యువశ్రీ , ఇంచార్జ్ హెచ్‌ఎం గోపాలకృష్ణారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

వైభవంగా కుంభాభిషేకం



అమ్మవారికి పూజలు చేస్తున్న గ్రామస్తులు

రామచంద్రాపురం: మండలంలోని గణేశ్వరపురం పంచాయతీ లక్ష్మీపురం ఆదిఆంధ్రవాడలో టీటీడీ శ్రీవాణి ట్రస్టు ఆర్థికసాయంతో సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రేణుకా మాత దేవాలయ కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, హోమాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

జయప్రదం చేయండి

తిరుపతి కల్చరల్: ఘంటసాల గాన కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 23న మహతి కళాక్షేత్రంలో నిర్వహించే ఘంటసాల సభకు ఘంటసాల అభిమానులు, కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి, టీటీడీ ఉద్యోగుల సంఘ నేత మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో వారు మాట్లాడారు. ఘంటసాల గాన కళాపీఠం నిర్వాహకుడు విజయకుమార్, ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఘంటసాల పాటల పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ప్రముఖ గాయనీ గాయలకులచే ఘంటసాల భక్తి సంగీత విభావరి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకుడు విజయకుమార్, వెంకట్, బాబు, కె. సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థ ఫేర్‌వెల్ డే



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఆనందరెడ్డి

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సి.గొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఫేర్‌వెల్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈవేడుకల్లో పాల్గొన్న కళాశాల చైర్మన్ వై.కొండారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల కార్యదర్శి ఆనందరెడ్డి, డైరెక్టర్ విజయ్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఈసీఈ విభాగాధిపతి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

పది రోజుల్లో పూర్తి కావాల్సిందే!

- యుద్ధప్రాతిపదికన గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



గంగమ్మ ఆలయ పరిసరప్రాంతాల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత

తిరుపతి తుడా : తిరుపతి గంగజాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తారని, జాతరను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ రోడ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి పది రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. తాతయ్యగుంట గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి బుధవారం ఎమ్మెల్యే భూమన పరిశీలించారు. గంగమ్మ ఆలయ ప్రాంగణం నుంచి గాంధీ విగ్రహం కూడలి వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి గంగజాతర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ఈనెల 30వ తేదీకి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించామన్నారు. మేయర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ప్రజలకు ఇబ్బంది కలగకుండా నాణ్యతతో త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. నగరపాలక ఎస్‌ఈ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎంహెచ్‌ఓ డాక్టర్ హరికృష్ణ, డీఈఈ దేవిక, ఏసీపీ బాలసుబ్రమణ్యం, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జయచంద్రా రెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈఓ మునికృష్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, ఉదయ వంశీ, మునిశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తులసి యాదవ్, భరణి యాదవ్, సురేష్, రమేష్ మురళి, పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని పనులను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, కలిసి బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ గంగమ్మగుడి మహాకుంభాభిషేకం, గంగజాతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్నేళ్ల క్రితం భక్తులు మొక్కుబడిగా వెయ్యికళ్ల దుత్తలను చెల్లించే విధంగా పెద్ద సైజులో వాటిని తయారు చేయడంతో పాటు గతలో ఉన్న ఈ సంప్రదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి గుండెలోనూ జగనన్నే!



21వ డివిజన్‌లో బుక్‌లెట్ అందజేస్తున్న డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్ ఈశ్వరి

- గడప గడపకు మన ప్రభుత్వంలో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరూ అందించలేనన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడు జగనన్న అని తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఈశ్వరి ఆధ్వర్యంలో బుధవారం భూమన అభినయ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి స్థానిక ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న అందించిన సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకుని బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న అధికారంలో ఉంటేనే ఎంతో మంది పేదలు మహారాజుల్లా జీవిస్తారని చెప్పారు. జగనన్న అధికారంలో ఉన్నంత వరకే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని గుర్తు చేశారు. ఏ గడపకెళ్లినా జగనన్న సంక్షేమ పథకాలు పొందినవారే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగనన్నకు మద్దతుగా నిలబడి గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ నేతలు మబ్బునాథ మునిరెడ్డి, తిమ్మారెడ్డి, కుమార్, మనోహర్‌రెడ్డి, డిష్ చంద్ర, అనీల్, నాగరాజ్, జీవన్, రెడ్డిరాణి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలను మహారాణులు చేసిన ఘనత జగనన్నదే



27వ డివిజన్ పీకే లేఔట్‌లో కరపత్రం అందజేస్తున్న మేయర్ శిరీష

- జగనన్నే మా భవిష్యత్తులో మేయర్ శిరీష

తిరుపతి మంగళం: మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ మహిళలను మహారాణులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. తిరుపతి 27వ డివిజన్‌లో బుధవారం ఆమె జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నేతలు భరణీయాదవ్, తులసీయాదవ్, ఈతమాకుల సురేష్, గోపాల్‌రెడ్డి, చింత రమేష్, సుధాయాదవ్, వెంకటముని, గజేంద్ర పాల్గొన్నారు.

14వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్..



14వ డివిజన్ ఎస్టీవీ నగర్‌లో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

స్థానిక 14వ డివిజన్‌లో బుధవారం తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అనీల్‌రెడ్డి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వారు వివరించారు. చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తూ, జగనన్న అధికారంలోకి వచ్చాక చేసిన మేలు, మంచి పనులను ముద్రనారాయణ వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా జగనన్నను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు, పార్టీ నేతలు ప్రమీల, జాషువా, మించల చందు, మిథున్, ప్రేమ్, గృహసారథులు పాల్గొన్నారు.

తిరునగరిలో భానుడి భగభగలు









నగరంలో భానుడి సెగలకు నగర ప్రజలు అల్లాడుతున్నారు. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఉక్కపోతకు నగర ప్రజలు ఉదయం 11 నుంచి 4 గంటల వరకు బయటకు రావాలంటే హడలెత్తుతున్నారు. గత వారం రోజులుగా సామాన్యం కంటే 8 సెంటీగ్రేడ్‌ల ఉష్ణోగ్రతలు పెరిగాయి. తప్పని పరిస్థితుల్లో బుధవారం బయట తిరగాల్సిన వారు గొడుగులు, తలకు టోపీలు, యువతులు స్కార్ఫ్‌లు ధరించి, పెద్దలు కంటికి చలువ అద్దాలు ధరించి వెళుతున్న దృశ్యాలు నగరంలో బాలాజీ కాలనీ వద్ద కనిపించిన దృశ్యాలను సాక్షి కెమెరా బంధించింది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులు, ఉపాధ్యాయులతో నరసింహారెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లోని నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరయ్యారు. అనంతరం తన సొంత నిధులతో విద్యార్థులకు విద్యా సామగ్రిని ఉచితంగా అందజేశారు. ఎస్టీయూ తిరుపతి జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.మునికృష్ణనాయుడు, నగర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, హెచ్‌ఎం పి.మురళీకృష్ణ, ఉపాధ్యాయురాలు సరిత, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ సాయిప్రసన్న పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

పాకాల: స్థానిక పీహెచ్‌సీలో అగ్నిప్రమాదాల నివారణపై ఫైర్ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ విశ్వనాథం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైర్ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 14 గంటలు

తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్టుమెంట్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 66,476 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 25,338 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో భక్తులు రూ.4.45 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనం లభిస్తోంది. టికెట్లు లేని వారికి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులు 2 గంటల్లో స్వామిని దర్శించుకోగలుగుతున్నారు.

బహిరంగసభను జయప్రదం చేయండి

చంద్రగిరి(తిరుపతి రూరల్): దేశంలో ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న మోదీ పాలను సాగనంపుదాం అని సీపీఐ, సీపీఎం నాయకులు తెలిపారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మోదీని గద్దె దించండి - దేశాన్ని కాపాడండి నినాదంతో చేపట్టిన పాదయాత్ర 6వ రోజు బుధవారం చంద్రగిరికి చేరుకుంది. సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సీపీఎం జిల్లా సభ్యుడు జయచంద్ర, చంద్రగిరి నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాణి పాల్గొన్నారు.

చెవిరెడ్డి రంజాన్ కానుక పంపిణీ



అగరాలలో రంజాన్ కానుకను అందజేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- ముస్లింలకు పంపిణీ చేసిన మోహిత్‌రెడ్డి

భాకరాపేట: పవిత్ర రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రంజాన్ కానుకను చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముస్లింలకు అందజేశారు. ఎర్రావారిపాళెం మండలం పాత తురకపల్లెలో బుధవారం చెవిరెడ్డి రంజాన్ కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముస్లింలకు మోహిత్‌రెడ్డి అభివాదం చేస్తూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ముస్లిం పెద్దలు మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి టోపి ధరింపజేశారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రంజాన్ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రూ.3.40 కోట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి సొంత నిధులతో 16 వేల ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకను అందజేస్తుండడం ఆదర్శనీయం అన్నారు. రంజాన్ కానుకను అందుకున్న ముస్లిం మహిళలు మోహిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అగరాలలో ఇఫ్తార్ విందు

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం అగరాల పంచాయతీలో ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.



చిన్నగొట్టిగల్లులో..

మసీదు వద్ద ముస్లిం మత పెద్దలు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం దువా చేసి అల్లా చల్లగా చూడాలని ఆశీస్సులు అందించారు. అనంతరం ముస్లిం కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రంజాన్ కానుకలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, సర్పంచ్ తూకేకుల భాస్కర్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, ఔరంగజేబు, బోసు రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, మదనమోహన్, ప్రవీణ్ కుమార్, మధుసూదన్, నాగరాజు, హరి, ముస్లింలు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో..

భాకరాపేట: బుధవారం చిన్నగొట్టిగల్లులో చెవిరెడ్డి రంజాన్ కానుకను వైఎస్సార్‌సీపీ నేతలు అందజేశారు. ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, పార్టీ నేతలు గురుశంకర్, భాస్కర్‌రెడ్డి, మనోహర్, మహేంద్రరెడ్డి, భూపాల్, మునిరాము పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడాకారిణులకు మోహిత్‌రెడ్డి భరోసా

- క్రీడా దుస్తులు, బూట్లు అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న మోహిత్‌రెడ్డి

భాకరాపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న తరహాలో చెప్పాడంటే చేస్తాడంతే అన్న చందంగా చంద్రగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీలో మంగళవారం జరిగిన గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో ఊటబావులపల్లెకి చెందిన విద్యార్థిని మాధురి ఒక విన్నపాన్ని మోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చింది. నెరబైలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు ఫుట్‌బాల్ టీం జిల్లా స్థాయిలో పాల్గొన్నామని తెలియజేసింది. మా క్రీడాకారిణులకు బూట్లు, డ్రెస్‌లు కావాలని, చాలా పేద విద్యార్థులు ఉన్నారని తెలియజేసింది. స్పందించిన మోహిత్‌రెడ్డి వెంటన్ విద్యార్థినులకు డ్రస్‌లు, బూట్లు తెప్పించి వారికి అందజేశారు. బుధవారం విద్యార్థినులు క్రీడా సామగ్రిని, బూట్లు, డ్రెస్‌లు అందుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మోహిత్‌రెడ్డి..

తిరుపతి మంగళం: మంగళంలోని రణధీర్‌పురం పంచాయతీలో బుధవారం పార్టీ నాయకుడు తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించి, అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. రణధీర్‌పురం, పార్టీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తిరుమల నగర్ పంచాయతీల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గుండ్రాజు శివశంకర్‌రాజు, సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు, ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిలమంద హరికృష్ణ పాల్గొన్నారు.

అనధికారిక ప్రకటన బోర్డులు తొలగించండి



టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ హరిత

- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత

తిరుపతి తుడ: నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో ఏర్పాటు చేసిన ప్రకటనల బోర్డులు తొలగించాలని కమిషనర్ డి.హరిత టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రకటనల హోర్డింగ్స్ ఏర్పాటు, వాణిజ్య ప్రకటనల ట్యాక్స్ వసూలుపై బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేకుండా ఎవరైనా హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలన్నారు. అనుమతులు పొంది ఏర్పాటు చేసిన యాడ్ ఏజెన్సీల నుంచి వాణిజ్య ప్రకటనల ట్యాక్స్ సకాలంలో వసూలు చేయాలన్నారు. అలాగే ఎల్‌ఆర్‌ఎస్ ఫైల్స్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, ఏసీపీలు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, టీపీఎస్ శారదాంబ, సాయిలీల, అధికారులు హాసెం, రాజశేఖర్, జగదీష్, ధర్మరాజు పాల్గొన్నారు.

సేవల్లో అలసత్వం వద్దు

సచివాలయాల్లో ప్రజలకు సేవలు అందించే విషయంలో అలసత్వం వహించరాదని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత అన్నారు. స్థానిక 2వ డివిజన్‌లోని 1, 2 సచివాలయాలను బుధవారం కమిషనర్ హరిత తనిఖీ చేశారు. సచివాలయాల్లో రికార్డుల పరిశీలన, సంక్షేమ పథకాల వివరాలు, నోటీసు బోర్డు అమలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తమ విధులు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం 2వ డివిజన్‌లో నిర్మితమవుతున్న కొరమేనుగుంట, అంకురా మాస్టర్ ప్లాన్ రోడ్ల పరిస్థితిపై ప్లానింగ్ సెక్రటరీలకు పలు సూచనలు చేశారు. కార్పొరేటర్ ఉమా అజయ్ ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్ ప్రతిరోజూ చెత్త సేకరణ జరగాలని వార్డు నుంచి చెత్తను ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్‌కి తరలించి తీరాల్సిందేనని ఆదేశించారు.

వైశాఖమాసంలో భక్తాగ్రేసరుల జయంతి

తిరుమల: వైశాఖ మాసం పరమ పవిత్రమైనది. ఈ మాసంలో భగవంతుడైన నరసింహస్వామి వారితోపాటు భక్తాగ్రగణ్యులైన హనుమంతుడు, భగవద్ రామానుజులు, త్యాగరాజస్వామి, శ్రీ తాళ్లపాక అన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జన్మించారు. ధర్మప్రచారంలో భాగంగా ఈ మహనీయుల జయంతిని టీటీడీ క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. ఏప్రిల్ 25న శ్రీరామానుజాచార్యుల జయంతిని టీటీడీ ఘనంగా నిర్వహిస్తోంది. ఆదిశంకరాచార్యులవారి జయంతి ఈనెల 25న జరుగనుంది. త్యాగరాజస్వామివారి జయంతిని ఈనెల 26వ తేదీన నిర్వహిస్తారు. త్యాగయ్య జయంతి ఉత్సవాలను ఈనెల 26న తిరుమల నాదనీరాజన వేదికతోపాటు తిరుపతిలోని ఎస్వీ సంగీత కళాశాలలో టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. తరిగొండ వెంగమాంబ వెంగమాంబ జయంతిని మే 4న తిరుమలలో ఘనంగా నిర్వహిస్తారు. అదేరోజున తిరుమల శ్రీవారి ఆలయంలో నరసింహ జయంతి ఉత్సవం ఘనంగా జరుగనుంది. స్వామిపై వేలలో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య జయంతి సందర్భంగా మే 6న తిరుమల, తిరుపతి, తాళ్లపాకలో సంగీత, సాంస్కృతిక, సాహితీ కార్యక్రమాలు నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. అదేవిధంగా వైశాఖమాసంలో ఈనెల 22న పరశురామ జయంతి, 23న భృగు మహర్షి వర్షతిరునక్షత్రం, శ్రీనివాసదీక్షితుల వర్షతిరునక్షత్రం, మే 4న మధురకవియాళ్వార్ జయంతి, అనంతాళ్వార్ జయంతి, మే 5న కూర్మ జయంతి, మే 7న పరాశరభట్టర్ వర్షతిరునక్షత్రం మే 14న హనుమజ్జయంతి జరగనున్నాయి. ఈ ఉత్సవాలను టీటీడీ ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాటను సిద్ధం చేస్తోంది.